## కార్తికంలోని పర్వదినాలు

బలి పాడ్యమి, యమ ద్వితీయా/భగినీహస్తభోజనం, త్రిలోచన గౌరీవ్రతం, నాగులచవితి, నాగ పంచమి, స్కంద షష్ఠి, శాకసప్తమి, గోపాష్టమి, అక్షయనవమి, సార్వభౌమవ్రతం, గణేశపూజ, ప్రబోధనైకాదశి. క్షీరాబ్ధిద్వాదశి, కార్తిక పూర్ణిమ, యమదీపదానం, త్రిపురోత్సవం, మన్వాది, వైకుంఠచతుర్దశి, కర్కాష్టమి, తులాసంక్రాంతి, కరకచతుర్థీ, గోక్రీడనం

## కార్తికంలో చేయదగినవ్రతాలు


శ్రీతులసీ ధాత్రీసహిత దామోదరవ్రతం, ఉమాసహితశంకరవ్రతం, శ్రీశివసోమవారవ్రతం, క్షీరాబ్ధి ద్వాదశీవ్రతం, కేదారేశ్వరవ్రతం, శ్రీరాధాదామోదరవ్రతం, వృషోత్సర్జనం, జ్వాలాతోరణం, అర్ధ నారీశ్వర వ్రతం, కార్తికేయవ్రతం, విష్ణుత్రిరాత్రవ్రతం, చాతుర్మాస్యదీక్షావిరమణం, బలిపూజా

## కార్తికంలో పూజింపదగినదేవతలు

శివారాధనం, కేశవారాధనం, శక్త్యుపాసనం, గణేశార్చనం, సూర్యార్చనం, సవత్సగోపూజనం, వృషభపూజ, అశ్వత్థపూజ, వటపూజ, తులసిపూజ,ధాత్రీపూజనం, గంగాదినదీపూజనం, జలస్థానపూజనం

## కార్తికంలో పఠించదగిన స్తోత్రాలు

వామనస్తోత్రం, మార్కండేయకృతశివస్తోత్రం, శ్రీఅర్ధనారీశ్వరస్తుతి, సుబ్రహ్మణ్యాష్టకం,శ్రీకృష్ణాష్టకం సూర్య స్తుతి, గణేశస్తుతి, దశావతారస్తుతి, దామోదరస్తోత్రం, అర్ధ నారీశ్వరస్తోత్రం, లింగాష్టకం, బిల్వాష్టకం,శివషడక్షరీస్తోత్రం, శ్రీశివస్తోత్రం, శివాష్టకం, మృత్యుంజయమహామంత్రజపం, శ్రీవిష్ణుస్తోత్రం, శివపంచాక్షరీస్తోత్రం, తులసీకవచం, తులసీ షోడశనామావళి,



# కార్తికవైభవం

రాష్ట్రియసంస్కృతవిద్యాపీఠం,తిరుపతి

## కార్తికంలో చేయదగిన విధులు

కార్తికప్రాత:స్నానం, ఆకాశదీపం, వివిధదానాలు, శాలిగ్రామదానం,కన్యాదానం,కార్తికపురాణపఠనం,శ్రవణం, ఉపవాసం, భూశయనం, బ్రహ్మచర్యం, శ్రీహరికమలార్చనం, సహవ్రతులతో కలిసి వనభోజనం, తీర్థయాత్రలు, కార్తికనిత్యదీపారాధనం, సవత్సగోదానం, సువర్ణతులసీవృక్షదానం ఉపవాసం, నక్తం, ఏకభుక్తం, అయాచితం, విప్రపూజనం

## కార్తికమాసంలో భుజించదగిన హవిస్సులు

ధాన్యము, యవలు, నువ్వులు, జొన్నలు, గోధుమలు, కంద, సముద్రలవణము, ఆవుపాలు, ఆవునెయ్యి, ఆవుపెరుగు, పనస, మామిడి, కొబ్బరికాయ, కరక్కాయ, పిప్పళ్ళు, జీలకర్ర, శొంఠి, ఒకవిధమగు ఉసిరిక, తైలముతో వండని పదార్థములు, బెల్లము తప్ప చెరకు నుండి వచ్చే అన్ని ఇతరపదార్థములు

## కార్తికంలో విడిచిపెట్టవలసిన ఆహారపదార్థాలు

ప్రాణుల శరీరభస్మము, చర్మముతో చేసిన పాత్రలలోని నీరు, నిమ్మపండు, దానిమ్మపండు, యజ్ఞప్రసాదముకానిది, విష్ణువుకు నైవేద్యము కాని భోజనం, మాడిన అన్నము, మసూరములు, మాంసము - వీటికి ఆమిషములు అని పేరు. వీటిని విడిచిపెట్టాలి. వీటితోపాటు ద్విదళధాన్యములు, అవిసె, గుగ్గిళ్ళు, లవణము, ఆనపకాయ, కళింగఫలము, బహుబీజఫలములు, నిర్బీజములైన ముల్లంగి, ఎర్రముల్లంగి, గుమ్మడికాయ, చెరకుగడ,కొత్తరేగు, ఉసిరిక, చింతకాయ, తెనే, పొట్లకాయ, వంగ, ఉల్లి,వెల్లుల్లి, తెల్లఅవాలు మొదలగువాటిని -విడిచిపెట్టాలి.

## కార్తికంలో చేయకూడని పనులు

పరనింద, గురునింద, పరద్రోహం, మాదకద్రవ్యసేవనం, తైలాంభ్యంగనం, వ్రతభ్రష్టులతో సంభాషణం, బహిష్ఠులతో సంభాషణం, తల్పశయనం, పరాన్నభోజనం, ఇతరుల ఎంగిలి పదార్థములను భుజించటం, గణభోజనం, గణికాభోజనం, పాచిపోయిన ఆహారం భుజించటం,

## అజ్ఞాన చీకట్లను తొలగించే......కార్తీకదీపారాధన

చంద్రుడు పౌర్ణమినాడు కృత్తికా నక్షత్రంలో ఉండటంతో ఏర్పడేమాసమే కార్తీకం. చంద్రుని వెన్నెల తెల్లదనానికి పరాకాష్ఠ కార్తికపౌర్ణమి. అత్యంత విశేషమైన పౌర్ణమిలలో కార్తీక పౌర్ణమికూడా ఒకటి. "శరశ్చంద్ర చంద్రికా ధవళం దధి" అంటూ ఈనాటి వెన్నెల తెల్లటిపెరుగుతో పోల్చబడింది. పౌర్ణమినాడు చంద్రుని కిరణాలు అమృతతుల్యమై ఉంటాయన్నది మనకు ప్రత్యక్ష నిదర్శనం. కార్తికమాసానికి కౌముది మాసమనే పేరుకూడా ఉన్నది. కౌముది అంటే వెన్నెల అని అర్థం. అంటే కార్తీకమాసం వెన్నెలమాసం. ఆషాఢ శుద్ధ ఏకాదశినాడు యోగనిద్రలోకి వెళ్ళే విష్ణుమూర్తి నిద్రనుండి లేచే పవిత్రదినం కార్తీక శుద్ధ ఏకాదశి. దీనినే ఉత్థానఏకాదశి అని అంటారు.

కార్తీకం ప్రారంభమైన తరువాత ఇక వర్షాలు పడవు. 'కార్తీకంలోవానలుకడ' అన్నది సామాన్యంగా వ్యవసాయదారులు చెప్పుకునే సామెత. ఆకాశం నిర్మలంగా ఉండి, వర్షాకాలంలో ఉప్పొంగిన నదులు, ప్రవాహాల ఉధృతి తగ్గుతుంది. ప్రకృతి అలాగే పరిసరాలు పరిశుభ్రమవుతాయి.

దైవారాధనకు అత్యంత యోగ్యమైన మాసం కార్తీకమాసం. స్నానం, దానం, దీపం, నమస్కారం, తులసి, ధాత్రి.... స్థూలంగా ఇది కార్తీకమాసం. ఈనెలలో ప్రాత:స్నానం అంటే సూర్యోదయానికి ముందే చన్నీటితో స్నానాన్ని ముగించడం, అనంతరం తులసీ, ధాత్రి వృక్షముల ముందు దీపారాధనచేసి, పూజలు నిర్వహించడం ఈ నెలలో చేయాల్సిన పనులుగా శాస్త్రాలలో చెప్పబడింది.



## శివకేశవులూ సమమంటా......

కార్తీకమాసం నెలంతా అత్యంత నియమనిష్ఠలతో శివకేశవులని ఆరాధిస్తారు. కార్తీకమాసంలో వచ్చే సోమవారాలు శివకేశవులిద్దరికీ ఎంతో ప్రీతికలిగించేవి. నియమనిష్ఠలతో సోమవారవ్రతాన్ని ఆచరించినవారికి శివకేశవుల అనుగ్రహం కలుగుతుంది. కార్తీకమాసం శరదృతువులో వస్తుంది. ఈ శరదృతువు ఆదిపరాశక్తి ఉపాసన అంటే శరన్నవరాత్రులతో ప్రారంభమవుతుంది. అన్నింటికిమూలం అమ్మ. అందరికీ మూలం అమ్మ. అటువంటి అమ్మను ముందు పూజించుకొని ఈకార్తీకంలో శివకేశవులను పూజించడం అద్వైత భావనకు నిదర్శనం.

## కార్తీకదీపోత్సవం

"కృత్తికానక్షత్రమగ్నిర్దేవతా", "కృత్తికాస్వగ్నిమాదధీత", "అగ్నిర్నః పాతు కృత్తికాః", అంటూ కృష్ణయజుర్వేదం కృత్తికా నక్షత్రానికి అగ్ని అధిదేవతని పలుచోట్ల చెబుతోంది. అందుచేత ఈ మాసంలో అగ్ని ఆరాధనకు ప్రత్యేకంగా చెప్పవచ్చు. దీపం అజ్ఞానమనే చీకటిని నివారించి జ్ఞానమనే ప్రకాశాన్ని కలిగిస్తుంది. అటువంటి అగ్ని ఆరాధనే కార్తీక దీపోత్సవం. దీనినే దీపారాధన అనికూడా అంటారు.



కార్తీకమాసంలో దీపారాధాన, దీపదానం విశేష ఫలితాన్నిస్తుంది. ఒక్కదీపమైనాసరే.... వెలిగించినా లేదా దానం చేసినాచాలు....! లక్ష్మీప్రాప్తి కలుగుతుందని పద్మపురాణంలో చెప్పబడింది. ఈనాడు సహస్రదీపోత్సవం. లక్షదీపోత్సవం, కోటి దీపోత్సవం..... ఇలా ఎవరికివారు లేదా ఆయా సంస్థలు తమ శక్తిని అనుసరించి దీపోత్సవాన్ని నిర్వహిస్తు ఈ దీపోత్సవ ప్రాధాన్యాన్ని ఇంటింటికీ చేర్చుతున్నారు. ఇలాంటి సామూహిక కార్యక్రమాలద్వారా లోకక్షేమం కలుగుతుంది. ఈ మాసం నెలరోజులు ఆకాశదీపం పెట్టేవారి పుణ్యఫలితం చెప్పడం ఎవ్వరికీ సాధ్యంకాదని పురాణాలలో వర్ణించబడింది. ఇంటిముందు ఒక కొయ్యనుపాతి ప్రతిరోజు సంధ్యాసమయంలో ఆ కొయ్యపై దీపాన్ని వెలిగించి పెట్టాలి. దీన్నే ఆకాశదీపం అంటారు.

## కార్తీక పౌర్ణిమ

కార్తీక పౌర్ణిమనే త్రిపురి పూర్ణిమ అనికూడా అంటారు. ఈరోజునాడు శంకరుడు త్రిపురాసురుడు అనే రాక్షసున్ని సంహరించాడు. ఈనాడు శివుణ్ని, విష్ణుమూర్తిని ఆరాధించడం పూర్వజన్మ పుణ్యముంటేనే కానీ సాధ్యంకాదు. పౌర్ణమి నాడు నిర్వహించే జ్వాలాతోరణం సర్వపాపాలనూ తొలగిస్తుంది.

## కలిసి భోజనంచేద్దాం...

"అతిథిదేవోభవ" అంటోంది వేదం! తానొక్కడే తినడం మనసంస్కృతి కాదు. అతిథిని ఆదరించి, గౌరవించడం మనకు వేదం నేర్పిన విద్య. "సహనౌభునక్తు" కలసి భుజిద్దాం రమ్మంటూ ఆచరించే వనభోజనాలద్వారా ఆరోగ్యాన్నే కాదు.... ఆనందాన్నీ మూటకట్టుకోవచ్చు. పిల్ల,పాపలతో సహా....కొత్త పాత అనే తేడాలేకుండా అందరూ ఒకచోటికి చేరి ఉసిరిచెట్టు నీడలో భోజనాలను సిద్ధంచేసుకొని, కలిసిమెలిసి చేసే భోజనంలో ఎంత ఆనందముంటుందో అనుభవంలోకి వస్తేకానీ తెలియదు.



మొత్తానికి ఆహ్లాదకరమైన చల్లని వెన్నెల పాటుగా, అందమైన దీపాల వెలుగులను లోకానికి పంచేదే కార్తీకం. ఇహపరాలను అందించి దీపాల కాంతితో చీకట్లను తొలగించే పరంజ్యోతి ఈ కార్తీకమాసం.

===============xxxxxxxxxxxxxx===============

# కార్తీక పౌర్ణమి రోజున

## కార్తీక దీపం వెలిగించే సమయంలో పఠించే శ్లోకము

కీటాః పతంగాః మశకాశ్చ వృక్షాః

జలేస్థలే యే నివసంతి జీవాః

దృష్ట్వా ప్రదీపం నచజన్మ భాగినః

భవన్తి త్వం శ్వపచాహి విప్రాః

## కార్తీక దామోదర నామావళి

1. ఓం కేశవాయ నమః
2. ఓం నారాయణాయ నమః
3. ఓం మాధవాయ నమః
4. ఓం గోవిన్దాయ నమః
5. ఓం విష్ణవే నమః
6. ఓం మధుసూదనాయ నమః
7. ఓం త్రివిక్రమాయ నమః
8. ఓం వామనాయ నమః
9. ఓం శ్రీధరాయ నమః
10. ఓం హృషీకేశాయ నమః
11. ఓం పద్మనాభాయ నమః
12. ఓం దామోదరాయ నమః
13. ఓం సంకర్షణాయ నమః
14. ఓం వాసుదేవాయ నమః
15. ఓం ప్రద్యుమ్నాయ నమః
16. ఓం అనిరుద్ధాయ నమః
17. ఓం పురుషోత్తమాయ నమః
18. ఓం అధోక్షజాయ నమః
19. ఓం నారసింహాయ నమః
20. ఓం అచ్యుతాయ నమః
21 ఓం జనార్దనాయ నమః
22. ఓం ఉపేంద్రాయ నమః
23. ఓం హరయే నమః
24. ఓం శ్రీకృష్ణాయ నమః

## కార్తికోక్త, లఘు షోడశోపచార పూజా విధానము

| | | | | |
|---|---|---|---|---|
| 1. ఓం శంకరాయ నమః | - | ఆవాహనం | - | సమర్పయామి |
| 2. వృషధ్వజాయ నమః | - | ధ్యానం | - | సమర్పయామి |
| 3. గౌరీప్రియాయ నమః | - | పాద్యం | - | సమర్పయామి |
| 4. లోకేశ్వరాయ నమః | - | అర్ఘ్యం | - | సమర్పయామి |
| 5. రుద్రాయ నమః | - | ఆచమనీయం | - | సమర్పయామి |
| 6. గంగాధరాయ నమః | - | స్నానం | - | సమర్పయామి |
| 7. ఆశాంబరాయ నమః | - | వస్త్రం | - | సమర్పయామి |
| 8. జగన్నాథాయ నమః | - | ఉపవీతం | - | సమర్పయామి |
| 9. కపాలధారిణే నమః | - | శ్రీగంధం | - | సమర్పయామి |
| 10. ఈశ్వరాయ నమః | - | అక్షతాన్ | - | సమర్పయామి |
| 11. పూర్ణగుణాత్మనే నమః | - | పుష్పం | - | సమర్పయామి |
| 12. తేజోరూపాయ నమః | - | దీపం | - | సమర్పయామి |
| 13. లోకరక్షకాయ నమః | - | నైవేద్యం | - | సమర్పయామి |
| 14. లోకసాక్షిణే నమః | - | తాంబూలం | - | సమర్పయామి |
| 15. భవాయ నమః | - | ప్రదక్షిణం | - | సమర్పయామి |
| 16. కపాలినే నమః | - | నమస్కారం | - | సమర్పయామి |